చేతనైతే 420 హామీలు అమలు చెయ్

- సీఎం రేవంత్..ఇకనైనా పరిపాలన మీద దృష్టిపెట్టు
- కంప్యూటర్‌ను కనిపెట్టింది బాబేజీ.. దేశానికి పరిచయం చేసింది టాటా గ్రూప్
- రాజీవ్ విగ్రహం మీ ఇంట్లో పెట్టుకో.. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెడుతం
- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

తెలంగాణ భవన్‌లో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వందనం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో శాసనమండలి ప్రతిపక్ష నేత ఎస్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరులు

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ గేమ్‌లు అడుతున్నాడని, ఇకనైనా ఆయన పరిపాలన మీద దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పాలనను పక్కనపెట్టి కేవలం కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను దూషించటమే రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అలనా లేదు, పాలనా లేదని ధ్వజమెత్తారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సోమవారం మాట్లాడిన పనికిమాలిన మాటలను తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని దుయ్యబట్టారు. 'చేతనైతే మీరిచ్చిన 420 అడ్డగోలు హామీలను అమలు చేయాలి. మా మాదిరి కరెంట్ ఇవ్వాలి. రైతు బంధు ఇవ్వాలి.. రైతులకు ఎకరానికి 15 వేలు ఇస్తా అని డైలాగులు కొట్టుడు కాదు.. దమ్ముంటే.. చేతనైతే రైతుభరోసా ఇవ్వు. మహిళలకు రూ.2500 పథకం అమలు చెయ్. అవ్వ, తాతలకు ఇస్తానన్న 4 వేల పింఛన్ ఇవ్వు. ఇంట్లో ఇద్దరికి పింఛన్ ఇస్తానన్నవ్. ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులకు పింఛన్ ఇస్తానన్నవ్.. ఇచ్చి చూపించు. నిరుద్యోగులకు మొదటి సంవత్సరంలో ఇస్తానన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వు' అంటూ రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం జరుపుకొంటున్నదని, చరిత్ర తెలియని చాలా మంది సెప్టెంబర్ 17ను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

నోరు ఉంది కదా అని కేసీఆర్‌ను దూషించటమే పనిగా పెట్టుకొని, తొమ్మిది నెలలు టైమ్ పాస్ చేసినవ్.. చేతనైతే మీరిచ్చిన 420 అడ్డగోలు హామీలు అమలు చేసి చూపెట్టు.. - కేటీఆర్

రైతులకు ఎకరానికి కేసీఆర్ పది వేలే ఇస్తా అన్నడు, నేను 15 వేలు ఇస్తా అని డైలాగులు కొట్టుడు కాదు.. వానకాలం పంటలకు ఇంకా 14 రోజులు మాత్రమే టైముంది. దమ్ముంటే రైతుబంధు ఇవ్వు. - కేటీఆర్

తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టినవ్. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో రాజీవ్ విగ్రహాన్ని గాంధీభవన్‌కు తరలిస్తం. నీకు అంత ఇష్టమైతే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మీ ఇంట్లో పెట్టుకో.. గణేశ్ నిమజ్జనం రోజు చెప్పున్న రాసి పెట్టుకో.. కచ్చితంగా రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తం. - కేటీఆర్

సకల మర్యాదలతో తరలిస్తం

'తెలంగాణ ఆత్మను అవమానించినవ్.. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టినవ్. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో రాజీవ్ విగ్రహాన్ని గాంధీభవన్‌కు తరలిస్తం' అని కేటీఆర్ మరో మారు ప్రకటించారు. సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్ద పప్పు అని రేవంత్‌రెడ్డి తిట్టాడని, వాటిని కవర్ చేసుకోడానికే ప్రాపకం చేస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. 'రేవంత్‌రెడ్డి చేసిన తప్పునకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలతో అభిషేకం చేస్తామంటే అడ్డుకుంటారా? పోలీసులు అత్యుత్సాహాన్ని మానుకొని అరెస్ట్ చేసిన మా విద్యార్థి నేతలను వెంటనే విడుదల చేయాలి' అని డిమాండ్ చేశారు. తమ విద్యార్థి నాయకులు ఏం తప్పు చేశారని అరెస్ట్ చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

హెల్త్ ఎమర్జెన్సీ పెట్టాల్సిన అవసరం

పల్లె, పట్టణం తేడా లేకుండా పారిశుధ్యం పడకేసిందని, చికున్ గున్యా, డెంగ్యూ, విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించాల్సిన పరిస్థితి వచ్చిందని కేటీఆర్ వాపోయారు. 'బడుల్లో చాక్‌పీసుల్లేవు..మాజీ సర్పంచ్‌ల బిల్లుల కోసం బాధపడుతున్నరు. ఇప్పటికైనా ప్రజల దృష్టిని మళ్లించే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలనపై ప్రభుత్వం దృష్టిసారించాలి' అని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గణపతి నిమజ్జనానికి సహకరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత ఎస్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జీ జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, సీహెచ్ మల్లారెడ్డి, మహమూద్ అలీ, వీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలపై కక్ష ఎందుకు?

కేసీఆర్ నిండు మనసుతో తెచ్చిన గురుకులాలపై కక్ష ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాజకీయం చేయాలనుకుంటే తమతో చేయండి కానీ, పసిమనసులతో చేయకండి అని సూచించారు. 'కుక్కల కన్నా దారుణంగా చూస్తున్నారు.. నిత్యం పురుగుల అన్నం తినలేక, కడుపులు మాడ్చుకోలేక చచ్చిపోతున్నాం.. అడిగితే ప్రిన్సిపాల్ తిడుతున్నారు' అని గురుకుల విద్యార్థుల వేదనను ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసి 'విద్యార్థుల ఆవేదన వినపడుతున్నదా?' అని ఆయన ప్రశ్నించారు. 'చదువుకుంటూ ఉన్నతంగా ఆలోచించాల్సిన ఆ పసిమనసులకు ఎందుకింత కష్టం? ఎందుకింత ఆవేదన? ఇదేనా ప్రజా పరిపాలన ? ఇదా ఇందిరమ్మ రాజ్యం? ఆ పసిపిల్లలకు ఇందిరమ్మ రాజ్యంలో కడుపు నిండా అన్నం పెట్ట లేరా? అని నిలదీశారు.

హైకోర్టు తీర్పుతో రేవంత్‌కు భయం

- అందుకే పిచ్చికూతలు కూస్తున్నడు
- ఓ జాతీయ న్యూస్ చానల్ ఇంటర్వ్యూలో కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : 'ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టుకున్నది. అందుకే పిచ్చికూతలు కూస్తున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఫిరాయింపులు, సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం తదితర పరిణామాలపై ఆయన ఓ జాతీయ న్యూస్ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఫిరాయింపులపై ప్రభుత్వ వైఖరి ఎలా ఉందని భావిస్తున్నారు?

మేం మొదటి నుంచి చెప్తున్నాం. చట్టం కండ్లుగప్పి ఎంతోకాలం ఉండలేరు. హై కోర్టు తీర్పు తర్వాత మంత్రి, ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలే సాక్ష్యం. సీఎం రేవంత్‌రెడ్డి మా పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరిగి కండువాలు కప్పితే.. మంత్రి శ్రీధర్‌బాబు వాళ్లు వాళ్లు చూసుకోవాలంటరు.. వాళ్ల పార్టీతో మాకేం సంబంధం అంటరు.. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకొని హై కోర్టు తీర్పు రాగానే సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు. మంత్రి, సీఎం ఎవరిని పిచ్చోళ్లను చేస్తున్నట్టు? కండువా కప్పినోడిది తప్పా? మాకేం సంబంధం లేదన్ననోడిది తప్పా? వాళ్లే తేల్చుకోవాలి. ఫిరాయింపుల నిషేధ చట్టం విషయంలో సుప్రీం కోర్టు మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పడం తో నాటకాలు మొదలయ్యాయి. పార్టీ మా రిన ఎమ్మెల్యేలు ఎటూ కాకుండ పోతరు.

రాజీవ్‌గాంధీ విగ్రహంపై అభ్యంతరం ఎందుకు?

తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టినందుకే మా అభ్యంతరం. దేశంలో, రాష్ట్రంలో రా జీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, నెహ్రూ పేర్లతో అనేక సంస్థలు ఉన్నాయి. తెలంగాణ ఔటర్ రింగ్ రోడ్డుకు నెహ్రూ, యూనివర్సిటీకి ఇందిరా గాంధీ (ఇగ్నో), విమానాశ్రయానికి, స్టేట్ హైవేస్‌కు రాజీవ్‌గాంధీ పేర్లున్నాయి. వాటికి మేమెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. ఒక్క పేరు కూడా మార్చలేదు. మాజీ ప్రధానిగా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను మేమే నాడూ విస్మరించలేదు. వారి కీర్తిని తగ్గించలేదు. కానీ, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా రాజీవగాంధీ విగ్రహం పెట్టడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణ అమరులకు నివాళిగా అమరజ్యోతి ని ర్మించుకున్నాం. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నాం. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి కుర్చీని కాపాడుకోవటం కోసం సోనియా, రాహుల్‌దగ్గర మార్కులు కొట్టేయటం కోసమే సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్‌గాం ధీ విగ్రహాన్ని పెట్టాడు. అసలా విగ్రహం రాజీవ్‌గాంధీది కాదు రాహుల్‌గాంధీదని అంటున్నారు. ఆ వివాదంతో మాకు సంబంధం లేదు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ఆర్థిక సంక్షోభంపై మీరేమంటారు?

అధికారం కోసం హామీలిచ్చి ప్రజలను మోసం చేయవచ్చన్నదే కాంగ్రెస్ విధానం గా మారింది. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో హామీలిచ్చారు. తెలంగాణ లో 6 గ్యారెంటీలు అందులో 420 హామీ లు. ఎన్నికల సమయంలో అరచేతిలో వై కుంఠాన్ని చూపారు. కానీ జరిగింది శూన్యం. హిమాచల్‌ప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు గంజాయి సాగు ను చట్టబద్ధం చేస్తామంటున్నారు. దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి.

లా అండ్ ఆర్డర్‌పై మీ కామెంట్

అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? 30 రోజుల్లో 13 హత్యలు.. పత్రికల పతాక శీర్షికల్లో 'ఈ నగరానికి ఏమైంది?' వంటి కథనాలు వచ్చినయ్. ఉసిగొలిపే చర్యలు తప్ప బాధ్యతాయుత పాలన సాగుతున్నదా? పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడైనా ఇలాంటి పరిస్థితిని చూశామా? అని ప్రజలు బాధపడుతున్నారు. ఇప్పుడు ఒక్క శాంతిభద్రతలే కాదు.. రాష్ట్రంలో పాలన మొత్తం గాడితప్పింది.

చిట్టినాయుడి సుభాషితాలతో రాజీవ్‌గాంధీకి అవమానం

రాజీవ్‌గాంధీని అవమానిస్తున్నదే రేవంత్‌రెడ్డి. కంప్యూటర్ కనిపెట్టింది చార్లెస్ బాబేజ్ అయితే రాజీవ్‌గాంధీ కనిపెట్టిండు అని, 1956లో రాజీవ్‌గాంధీకి 12 ఏండ్ల వయస్సున్నప్పుడు దేశంలో కంప్యూటర్ సేవలను టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ఆటోమేటిక్ క్యాలిక్యులేటర్ (టిఫ్రాక్) ప్రారంభిస్తే దాన్ని రాజీవ్ గాంధే పరిచయం చేశారని నోటికొచ్చినట్టు వాగుతూ ఆయనను రేవంత్‌రెడ్డే అవమాన పరుస్తున్నారు. చిట్టినాయుడు తనకు బాగా తెలిసిన రియల్ ఎస్టేట్ దందాలు, బ్లాక్‌మెయిల్.. వీటికే పరిమితం కావాలి కానీ, సుభాషితాలు ఎందుకు?

వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

సూర్యాపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు

తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

- తెలంగాణ భవన్‌లో అభిషేకించిన కేటీఆర్
- తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై నిరసన
- రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ నాయకుల నిర్బంధం
- ఎక్కడికక్కడ అరెస్ట్
- రాష్ట్రంలో నిర్బంధ పాలన : గెల్లు శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ): తెలంగాణ భవన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం క్షీరాభిషేకం చేశారు. సచివాలయం ఎదురు గా తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి తెలంగాణ భవన్‌లో ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా 'జైతెలంగాణ, జైజై తెలంగాణ'.. 'జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు', 'సిగ్గు చేటు సిగ్గు చేటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గు చేటు', 'సిగ్గు సిగ్గు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు సిగ్గు సిగ్గు'.. 'వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి'.. అంటూ గులాబీ శ్రేణులు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో తెలంగాణ భవన్, దాని పరిసరాలు దద్దరిల్లాయి.

జాతీయ జెండా ఆవిష్కరణ

సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పాటిస్తూ తెలంగాణభవన్ లో కేటీఆర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ శ్రేణులంతా కలిసి జాతీయగీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు మహమూద్ అలీ,జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ కవిత పాల్గొన్నారు.

ఎక్కడికక్కడ బీఆర్ఎస్వీ నేతల అరెస్ట్

తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వర కు పోలీస్ స్టేషన్లలో ఉంచి వదిలేశారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నారని, ఆ కార్యక్రమానికి వెళ్తున్నామని చెప్పినా వినకుండా పోలీసులు అరెస్ట్ చేసినట్టు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగబాలు, పడాల సతీశ్ తెలిపారు. వీరిని వేర్వేరు చోట్ల పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించా రు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పదే పదే ప్రజాపాలన అని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, అన్ని వర్గాలపై నిర్బంధాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. సెప్టెంబర్ 17ను స్వేచ్ఛగా జరుపుకొనే హక్కులేదా? అని ప్రశ్నించారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసి స్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేయాలని చూసిన బీఆర్ఎస్వీ నాయకులను అరెస్ట్ చేశారని, తెలంగాణ తల్లి విగ్రహాలకు కూడా క్షీరాభిషేకం చేయనివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పోలీసులతో పాలన సాగిస్తున్నారని విమర్శించా రు. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా పోలీసులతో అధికారం చెలాయించిందో ఇప్పుడు కూడా అలానే చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదే కొనసాగితే ప్రజల నుంచి తిరుగుబాటు తథ్యమని స్పష్టంచేశారు.

పాప పరిహారాన్ని పాలతో కడిగి..

నమస్తే తెలంగాణ నెటవర్క్, సెప్టెంబర్ 17 : సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో రేవంత్‌రెడ్డి సర్కారు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలను పాలతో అభిషేకించాయి. నాయకులతో కలిసి వనపర్తి నుంచి గోపాల్‌పేట వరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బైక్ ర్యాలీ తీశారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాలతో శుద్ధిచేసి నిరసనలో పాల్గొన్నారు. సూర్యాపేటలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య, దేవరకొండలో పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తెలంగాణ తల్లికి క్షీరాభిషేకాలు చేశారు. సిరిసిల్లలో టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, పార్టీ జిల్లా, పట్టణ అధ్యక్షుడు తోట ఆగయ్య, పెద్దపల్లిలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో, గోదావరిఖనిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకాలు చేశారు. జగిత్యాలలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మెట్‌పల్లిలో బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, హనుమకొండలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మహబూబాబాద్‌లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ మండల కేంద్రం–లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు.

నస్పూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మహబూబాబాద్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
Ministry of MSME - Government of India
Balanagar, Hyderabad # 500 037 (T.S) INDIA
(An ISO 9001: 2015, ISO 14001:2015 & ISO 50001:2018 Certified Institute)

NSQF COMPLIANCE COURSES

S. No.	Course Name	Duration in Hrs/Months	Course Fees (Incl. of GST + Reg. Fees) Rs.	Eligibility
1	MASTER CERTIFICATE COURSE IN CAD CAM (MCCCC) (NSQF Level-6)	6 Months /700 Hrs	Rs. 38,000/-	Diploma / B.E./B. Tech in Mechanical/ Production/ Aeronautical Engineering or its equivalent.
2	ADVANCE DIPLOMA IN CNC PROGRAMMING (NSQF Level: 6) TECHNIQUES AND PRACTICES (ADCNC)	6 Months 900 Hrs	Rs. 32,000/	ITI (Fitter, Turner, Machinist) / Diploma / B.E/B.Tech in Mechanical/ Production/Aeronautical Engineering or its equivalent
3	CERTIFICATE COURSE IN MACHINING (CCM) (NSQF Level: 5)	6 Months /700 Hrs	Rs. 31,000/-	
4	CERTIFICATE COURSE IN CNC TURNING (CCCT) (NSQF Level. 4)	6 Months 780 Hrs	Rs. 31,000/-	
5	CERTIFICATE COURSE IN CNC MILLING (CCCM) (NSQF Level: 4)	6 Months 780 Hrs	Rs. 31,000/-	
6	ADVANCE CERTIFICATE COURSE IN CNC MACHINING (ACCCM) (NSQF Level. 5)	1 Year 1560 Hrs	Rs. 36,000/-	
7	MASTER CERTIFICATE COURSE IN COMPUTER AIDED TOOL ENGINEERING (MCCCAE) (NSQF Level: 6)	6 Months 780 Hrs	Rs. 38,000/-	Diploma / B.E/B.Tech in Mechanical/ Production/ Aeronautical Engineering or its equivalent
8	MASTER CERTIFICATE COURSE IN TOOL DESIGN (MCCTD) (NSQF Level. 6)	6 Months 780 Hrs	Rs. 39,000/-	

NOTE:- 1. The above courses will commence on 1st & 3rd Wednesday of every month.
2. Placement assistance will be provided.
3. For SC/ST Candidates no course fees will be charged as per Govt. of India norms for Sl.No. 1 to 4 MCCCC, ADCNC, CCM & CCCT and only Registration fees Rs 1000/- to be paid.
4. Documents: SSC Certificate, Provisional Certificate, Original Degree, Aadhar Card and caste certificate (for SC/ST candidates) are Mandatory for taking admission
5. Mode of Training : Through offline mode.
6. How to Register : (1) Visit CITD Campus
(2) a) Visit our Website www.citdindia.org, b) click on pay online on home screen, c) Click on Registration link
7. Limited hostel facility is available on chargeable basis
Admissions are in progress for 3 months and 1 month programmes also.
For further details visit www.citdindia.org or Phone: 040-29561793
or email to info@citdindia.org
Sd/-
PRINCIPAL DIRECTOR